
అబ్బాయికి
పదేళ్ళు నిండినా
కండక్టర్
టికెట్టు తీసుకోకుండా
ముద్దుచేసి
వదిలేశాడంటే
చిట్కా....?




# వీడియో బస్

"త్వరగా వెళ్ళండి. మరీ ఎండాకాలం. పైగా పెళ్ళిళ్ళ సీజను బస్సు టిక్కట్లు దొరకడం అంత తేలికైన పనేంకాదు" అంటూ రాజేశ్వరి అప్పుడే సుష్టుగా భోంచేసి 'బ్రేవ్'మన్న మొగుణ్ణి సాధిస్తోంది.

"అదేంటే, అన్నం తిని అర నిమిష మైనా కాలేదు అప్పుడే ఏంటే నీ సుత్తి" అన్నాడు సుబ్బారావు

"ఏంటి, సుత్తా...? ఏమనుకుంటు న్నారు మీరసలు నా గురించి? అవునండీ, మొదట్నించీ చూస్తూనే వున్నా మీ వరస. అసలేపనైనా మా పుట్టింటివాళ్ళు అంటే మీ మొహంలో కళే మారిపోతుంది. ఇంతకీ మా ఆఖరి చెల్లెలి పెళ్ళికి మనం వెళదా మన్నప్పట్నించే చూస్తున్నా మీ వరస. ఏదో-ఎందుకొచ్చిందిరా భగవంతుడా అన్నట్టు పోజు పెడుతున్నారు. ఆఖరి వరకు బస్సు టిక్కట్లు కొనక, చివరికి 'బస్సు టిక్కట్లు దొరకలేదు... అందుకని పెళ్ళికి రావడానికి వీలుపళ్ళేదు' అని ఒక ఉత్తరం ముక్కతో సరిపెట్టుదా మనుకుంటున్నారేమో! అవేవీ కుదరవండీ. ఒకవేళ మీకేమైనా అభ్యంతరం వుందేమో పెళ్ళికి రావడానికి ఏదో సాకుమీద తప్పించుకుందా మనుకుంటున్నారేమో! ఇదిగో ఇటు చూడండి-ఇరు నూరైనాసరే ఈ పెళ్ళికి నేను వెళ్ళాలి. మీకిష్టం లేకపోతే మీరు మానెయ్యండి. మీరు చివరివరకు టిక్కట్లు కొనకుంటే విమానంలో అయినా వెళ్ళాల్సిందే-మరేమనుకుంటున్నారో?"

"ఆగు...ఆగు..." అరిచాడు సుబ్బా రావు, గట్టిగా కణతల్ని రాసుకుంటూ.



రాజేశ్వరి ఒక్కొక్కమాటా ఒక్కొక్క గునపపు పోటులా తగుల్తూ వుంటే, "అయ్యబాబోయ్! ఇది అన్నంత పనీ చేస్తుంది విమానం ఖర్చులయితే మళ్ళీ కొన్ని సంవత్సరాలదాకా నేను తేరుకోలేను ఇంకొంచెం ఆలస్యం చేస్తే తనకెంతో హాని జరుగుతుంది" అనుకుంటూ సుబ్బారావు చొక్కా తొడుక్కున్నాడు రాజేశ్వరిని పక్కపలుకన్నా అడక్కుండా

"నేనూ వస్తా నాన్నా బస్సుస్టాండుకి" అంటూ తయారయ్యాడు తన సుపుత్రుడు బాలు.

వాడికి ఏడేళ్ళు. కాని వాడికెప్పుడూ డెబ్భైయ్యేళ్ళవాళ్ళ కంపెనీ అంటే చాలా యిష్టం. కుర్రాడే అయినా పెద్దవాళ్ళు మాట్లాడుకుంటూ వుంటే ఏంటో ఆసక్తిగా వాళ్ళ ప్రక్కకిచేరి కబుర్లు చెప్తూవుంటాడు.

సుబ్బారావూ రాజేశ్వరికీ పెళ్ళయిన ఎనిమిదేళ్ళకి బాలూ పుట్టాడు.

రాజేశ్వరికి సినిమాలంటే ఎంతో ఇష్టం.

అందులో కొంతమంది డైరక్టర్ల సినిమాలంటే అదోరకం పిచ్చి. దాసరి, బాలచందర్, రాఘవేంద్రరావు సినిమాలు ఒక్కొక్కటి ఏడెనిమిదిసార్లయినా చూస్తుంది. ఆ సినిమాలో పాటలొస్తున్నాయంటే మంచి పూజలో వున్నది కూడా "దేవుడెక్కడికెళ్తాడులే మన వంటిల్లొదిలి-మరి ఈ పాట మనక్కావలసినప్పుడల్లా వస్తుందా ?" అంటూ ఎంచక్కా ట్రాన్సిస్టర్‌ని వొళ్ళో పెట్టుకుని కూచుంటుంది

మరి సుబ్బారావుకి చిన్నప్పట్నుంచీ పాటలంటే చాలా ఇష్టం. కచేరీలెక్కడున్నా సరే-వెళ్ళాల్సిందే! అయితే సుబ్బారావుకి బాలసుబ్రమణ్యం అంటే ప్రాణం ఎందుకంటే "ఎలాంటి పాటైనా సునాయాసంగా పాడేస్తాడు బాలు" అంటూంటాడు సుబ్బారావు

సరే-కొడుకు పుట్టగానే సుబ్బారావుకో పెద్ద సమస్యొచ్చిపడింది

కొడుకు పేరు తన అభిమాన నేపథ్యగాయకుడు బాలసుబ్రమణ్యం పేరు పెడతానంటే—ఆకలిరాజ్యం, అంతులేని కథ, ఆడవాళ్ళూ మీకు జోహార్లు ఫేమ్ డైరక్టర్ బాలచందర్ పేరే పెట్టాలని రాజేశ్వరి రభస చేస్తోంది. రెండ్రోజులు ఈ విషయాన్ని హోరాహోరీగా చర్చించి, సుబ్బారావ్ రాజేశ్వరి సుత్తిదెబ్బలకు తల బొప్పి కడితే చివరికి కొడుకు పేరు 'బాలు' అని ఒప్పుకున్నాడు ఈ 'బాలు' బాలసుబ్రమణ్యమంత గొప్ప గాయకుడవ్వాలని తను కోరుకుంటూంటే—బాలచందర్ అంత గొప్ప దర్శకుడవ్వాలని వాళ్ళమ్మ వెయ్యి దేవుళ్ళకి మొక్కడమే కాకుండా, తను వెళ్ళిన ప్రతి బాలచందర్ సినిమాకీ విధిగా బాలూని కూడా తీసుకెళ్ళి, ఆ సినిమాలో వున్న విశిష్టత గురించి బాలుకి దీక్షగా చెబుతూ వుంటుంది బాలూ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా, ప్రతి సినిమాలో విరామ సమయంలో ఒక పాప్‌కార్న్, ఒక గోల్డ్‌స్పాట్ మాత్రం వ్రతంలాగా స్వీకరిస్తూ వుంటాడు. ఇదీ క్లుప్తంగా సుబ్బారావ్ అండ్ ఫ్యామిలీ చరిత్ర

సుబ్బారావు చెప్పులేసుకుని, ఒక చేత్తో గొడుగు, ఇంకో చేత్తో బాలూ చెయ్యి పట్టుకుని రోడ్డున పడ్డాడు

రిక్షాలో బస్‌స్టాండ్‌కి చేరుకున్నాడు.

విజయవాడ బస్‌స్టాండ్ రోజుకి ఇరవై నాలుగ్గంటలూ వచ్చే రద్దీగా వుంటుంది. ఎక్కడ చూసినా జనమయం. అందులోనే వార్తా పత్రికలమ్మేవాళ్ళు, పండ్లు అమ్మే వాళ్ళూను-ఒకటే అరుపులు బస్సెక్కడానికి రిక్షాలో వచ్చినవాళ్ళూ, బస్సు దిగి రిక్షా ఎక్కబోయే వాళ్ళూనూ-అదేంటో ఎక్కడా లేదు మరి ఈ రిక్షావాళ్ళు ఎక్కువ బాడుగకోసం పోట్లాడుతూ వుంటారు

"రేపల్లె బస్సుకి టిక్కెట్లు ఇవ్వండీ" అన్న మాటలు వినగానే సుబ్బారావుకి గుండాగినంత పనైంది. కళ్ళు బైర్లు కమ్మాయి. ఇందాక రాజేశ్వరన్న మాటలు గుర్తుకొచ్చాయి

అయ్యోబాబోయ్! ఈ విషయం తెలిస్తే ఇంకేమైనా వుందా? రాజేశ్వరి నా గొంతు పిసికేస్తుంది

సుబ్బారావు తేరుకుని పక్కనున్న అరుగుమీద జారగిల్లేడు గట్టిగా చదురు పట్టుకున్నాడు. కణతలమీద రెండు చేతుల్తో

బిలంగా రాస్తున్నాడు. ఒక్కసారి లేచి, తిరిగి కౌంటర్ దగ్గరకెళ్ళాడు. దీక్షతో మన హీరో సుబ్బారావు

"బాబ్బాబు, రేపు రాత్రికేదో ఒక బస్సులో రెండు టిక్కెట్లు మాకు హైదరాబాదుకి కావాలి. నీవు లేవంటే ఒక చక్కటి సంసారం ఎనలేని కష్టాలకి గురౌతుంది ఈ టిక్కెట్లిచ్చి ఆ సంసారాన్ని కాపాడు బాబు" అంటూ వేడుకున్నాడు సుబ్బారావు-కళ్ళలో నీళ్ళు తెచ్చుకుంటూ

"టిక్కెట్లుంటే ఎందుకియ్యమయ్యా? నీకేమైనా పిచ్చా...అంతగా అర్జంటైతే, ఎయిర్ కండిషన్ బస్సు, వీడియో కూడా వుంటుంది. అందులో బుక్ చేసుకో" అంటూ కౌంటర్ క్లర్కు అరిచాడు

ఒక్కసారి సుబ్బారావుకి ప్రాణం లేచొచ్చింది

"బాబూ! రెండు టిక్కెట్లర్జంటుగా ఇవ్వు" జేబులో రెండు వందరూపాయల నోట్లు తీస్తూ.

* * *

"ఇంతకీ ఏ సినిమాలేస్తారండి ఈ వీడియోలో తెలుగా, హిందీయా?" అడిగింది రాజేశ్వరి

మొన్న మొన్నటివరకూ అంచు హిందీ సినిమాలే వేసేవాళ్ళట! అయితే ఈమధ్య మన 'నటరత్నగారు' ముఖ్యమంత్రయిన తరువాత ఏదో ఓ సందర్భంలో తెలుగు దేశాన్ని, తెలుగుజాతిని, తెలుగు భాషని ఎవరైనా కించపరచినట్లు మాకు తెలిస్తే మేమెంత దూరమైనా పోవాల్సి వస్తుంది. దానికి కారకులైనవాళ్ళని శిక్షించడంలో" అన్నాట్ట, ఒక చెయ్యి పైకెత్తి, చూపుడు వేలుని నిటారుగా వుంచి.

ఈమాట అనోటా ఈనోటాపడి విజయవాడ బస్సు డిపోకి చేరింది "ఈ 'యముడు' న్నంత పనీ చేస్తాడని భయపడి ఇకముందంతా తెలుగు సినిమాలే వెయ్యాలి



## నో ఎక్సరే!

గర్భిణిగా ఉన్న స్త్రీలకు సాధ్యమయినంతవరకూ ఎక్స్-రే తియ్యగూడదని బొంబాయిలోని భాభా ఎటామిక్ రీసెర్చి సెంటర్‌కు చెందిన డాక్టర్ పి యస్ అయ్యర్ అనే శాస్త్రవేత్త అంటున్నారు ఆయన జరిపిన పరిశోధనలనుబట్టి గర్భిణిగా ఉన్న స్త్రీలు ఎక్సరేకు ఎక్స్‌పోజ్ అయితే స్త్రీ గర్భంలో ఉన్న పిల్లలు అనారోగ్యం పాలవుతారని వెల్లడయింది అయితే అత్యవసర పరిస్థితుల్లో... అవసరమయినపుడు గర్భిణీ స్త్రీకు కూడా ఎక్సరే తీయవలసిందే. కాకపోతే... సాధ్యమయినంతవరకూ, అలాటి అవసరం రాకుండా చూడవలసిన బాధ్యత మాత్రం డాక్టర్లదని... అయ్యర్ చెప్తున్నారు-

—జూపిటర్

అని నిశ్చయించుకున్నార్ట ఆర్ టి సి. వాళ్ళు" అంటూ కోసేడొక కట్టు కథని సుబ్బారావు.

*           *           *

సుబ్బారావ్ అండ్ ఫ్యామిలీ హైదరాబాదు ప్రయాణ పర్వంలో ఒక అధ్యాయం పూర్తయింది. వాళ్ళు విజయవాడ బస్ స్టాండు చేరడంతో రిక్షా దిగారు. రిక్షా వాడి చేతిలో పెట్టాడు రెండు రూపాయల నోటు. ఆ నోటు చూస్తూనే ఖస్సుమన్నాడు రిక్షావాడు. "ఏమిటి బాబూ క్వింటాల్ ఒకటికి రూపాయచొప్పున రేటు కట్టారా" అన్నాడు తలగుడ్డ తీసి దులుపుకుంటూ రాజేశ్వరి వంక చూస్తూ.

"ఎంటయ్యో మాటలు సరిగ్గా రానీ, ఎవరిదయ్యా బరువు క్వింటాల్... పెద్దా చిన్నా అన్న భేదం ఏమన్నా వుందా లేదా ? పట్టుమని రెండు ఫర్లాంగులయినా లేదు దూరం మాయింటి నుంచి ఇక్కడికి. మేం పెద్దవాళ్ళం ఇద్దరం, ఒక చిన్న కుర్రాడు ఏదో మూడు పెట్టెలు, ఒక బెడ్డింగు అంతేకదా ! కావాలంటే ఓ పావలానో అర్దో అడిగి తీసుకోవచ్చుగా. వెదవ కూతలవి కూసేకన్నా"

ఇంతలో ఒక కూలీవాడొచ్చి, సుబ్బారావు లగేజీ ఒక్కొక్కటే తీసి నెత్తిన పెట్టుకుంటున్నాడు.

సుబ్బారావు రిక్షావాడికి చివరికి మరో రూపాయి ముడుపు చెల్లించి, ఈ కూలీ వెంటపడ్డాడు. వాడు తిన్నగా ఎయిర్ కండిషన్ బస్ కోచ్ దగ్గరకొచ్చి సామానొక్కొక్కటే దింపుతున్నాడు.

"అదేమిటోయ్ నీకెలా తెల్సిందమేము ఎయిర్‌కండిషన్ వీడియో కోచ్‌లో హైదరాబాదు వెళ్తున్నామని" అన్నాడు సుబ్బారావు ఆశ్చర్యంగా కూలీకేసి చూస్తూ.

"అదేటి బాబూ, మేము మనుషుల్ని చూసి ఎలా ఎక్కడికెళ్తున్నారని యిట్టే చెప్పేస్తాం బాబూ. ఇప్పటికి దానమ్మ కడుపుకాల పదిహేనేళ్ళ నుండి ఈడిపోలో కూలీ కడ్తున్నాను. మాకు ఎయిర్‌కండిషన్ పాసింజరెవరూ, ఎక్స్‌ప్రెస్ వాళ్ళెవరూ, ఆర్డినరీ బస్ వాళ్ళెవరూ, ఎఫ్ పి. వాళ్ళెవరూ యిట్టే తెలుస్తుంది బాబూ" అన్నాడు కూలీ మొత్తం సామాను క్రిందికిడంపుతూ.

సుబ్బారావు తనలో తానే ఎంతో మురిసిపోతున్నాడు తననీ కూలీవాడు ఎయిర్ కండిషన్ కాటగిరీ అని తేల్చినందుకు. (మనలో మాట సుబ్బారావు ఎయిర్ కండిషన్ కోచ్‌లో ప్రయాణం యిదే మొదటిసారి) "ఇంతకీ ఎఫ్ పి. అంటే ఏమిటోయ్ ?" అన్నాడు సుబ్బారావు జేబులోంచి పర్సు బయటికి తీస్తూ.

"ఎఫ్ పి. అంటే ఫ్రీ పాస్ వాళ్ళండి. వాళ్ళు లగేజీ కూడా ఫ్రీగా తీసుకెళ్ళమని అప్పుడప్పుడూ దబాయిస్తూ వుంటారండి. అటొచ్చి వాళ్ళేదో ఈ ఆర్ టి సి కి అల్లుళ్ళయినట్టు, మేమేదో వాళ్ళ అత్తగారింట్లో పని వాళ్ళలాగా" అన్నాడు కూలీ తువ్వాలతో మొహం తుడుచుకుంటూ

కూలీవాడు సుబ్బారావుని అలా ఆకాశానికెత్తేసి వెళ్ళిపోయేడు ఎంచక్కా నాలుగు రూపాయలు తీసుకుని.

'అన్ని సామాన్లూ సరిగ్గా వున్నాయి. అంటే బాలూని జాగ్రత్తగా బస్సెక్కించు' అంటున్నాడు సుబ్బారావు.

రాజేశ్వరి ప్రక్కనెవరితోనో మాట్లాడి "ఏమండీ యివాల్టి సినిమా అంతులేని కథటండీ ఈ ఆర్ టి.సి వాళ్ళు మరీను. అందరూ బస్సెక్కి బస్సు కదిలే ముందు సినిమా వెయ్యాలిగాని, స్టాండులోకి రాగానే మొదలెడితే ఎలాగండీ! అప్పుడే అరగంట సినిమా ఐపోయింది టైటిల్స్ చూడకుంటే నాకు సినిమా చూసినట్టే వుండదు" అంది ఇప్పటిదాకా ఎనిమిది పార్లు 'అంతులేని కథ' చూసిన రాజేశ్వరి


"మరచెంబు కనిపించటం లేదు. ఆ రిక్షా వెధవ దాచెయ్యలేదుకదా" అంటూ కంగారుగా సామాన్లు వెతుకుతున్నాడు సుబ్బారావు

రాజేశ్వరికి మాత్రం ఈ విషయం ఏమి పట్టి పుణు రాపడం లేదు.

"అబ్బ-రజనీకాంత్ ఎంత బావున్నాడో ఏమండోయ్-మీకు తెలుసో తెలీదో కానీ, యిది రజనీ "ఫస్ట్" పిక్చరండీ. అబ్బ సిగరెట్ తాగుతూ సిగరెట్‌ని నోట్లో ఓ మూల నుంచి ఇంకో మూలకెలా తీసుకొస్తాడో" అంది పెదాల భంగిమ మారుస్తూ.

రజనీకాంత్ సిగరెట్ దేవుడెరుగు మన మరచెంబేమైందో అని నే వెతుకుతూంటే నువ్వేంటే మధ్యలో

ఈ 'అంతులేని కథ' నాకు తెలిసే నీవు ఐదారుమార్లు చూశావు కదా- యింకా ఎందుకంత పిచ్చి" అన్నాడు సుబ్బారావు కొంచెం చికాగ్గా



రాజేశ్వరికి క్రొత్త సినిమాలు మార్నింగ్‌షోలకి వెళ్ళడం అలవాటు ఇటు మొగుడు భోంచేసి ఆఫీసుకు బయల్దేరగానే తనూ ఎంచక్కా మార్నింగ్‌షోకి చెక్కేస్తుంది ఈసినిమాలకయే ఖర్చులు సుబ్బారావు నడిగితే తిడతాడని, తనే కూరలు, పప్పుదినుసులు కొండానికి మార్కెట్ కెళ్ళినపుడు వాటి ధరలు విపరీతంగా పెంచేసి అందులో కొంత కమిషన్ కొడ్తుంది, పైగా సుబ్బారావుకి అనుమానం రావద్దని, అలా పదార్లు కొన్నరోజు సుబ్బారావు యింట్లో వున్నంతసేపూ, ధరలు అరికట్టలేని "అన్న" ప్రభుత్వాన్ని పూరికనే ఆడిపోసుకుంటూ వుంటుంది.

"బాలూగాడేడి ?" ఈ రష్‌లో వాడెక్కడ తగలడ్డాడో అని సుబ్బారావు విసుక్కుంటూ వుండే. పదిగజాల దూరంలో బాలూ నిలబడి వున్నాడు చేతిలో మరచెంబుతో

సుబ్బారావు ఒక్క గెంతులో బాలు దగ్గరకెళ్ళి వాడి చెయ్యి పట్టుకుని బస్ దగ్గరికి లాక్కొచ్చాడు

సుబ్బారావూ, రాజేశ్వరీ మెల్లిగా బస్ ఎక్కారు. రాజేశ్వరి మాత్రం ఒక్క నిమిషం కూడా కన్నార్పకుండా బస్‌లోనడుస్తున్నప్పుడు కూడా సినిమాని చూస్తూ వుంది ఎంతో తన్మయత్వంతో.

అలా నడుస్తూ అక్కడే ప్రక్కకి కూర్చున్న ముసలాయన కాలు తొక్కింది.

ఆ ముసలాయన "అమ్మో" అంటూ ఒక్క గెంతువేశాడు రాజేశ్వరిని కోపంగా చూస్తూ సుబ్బారావుకి ఒక్కసారి భయమేసింది, ఇక ముందేమైపోతుందో అని.

ఇంతలో "బాలు" ఒకసీటు ఎక్కి కూర్చున్నాడు. ప్రక్క సీట్లో ఎవరో జేబురుమాలు పెట్టి ఉంటే, దాని ప్రక్కనే మరచెంబు పెట్టాడు. ఆ మరచెంబు ఊపులో తల క్రిందులై దాంట్లో రాజేశ్వరి పట్టి పెట్టిన నీళ్ళంతా కారిపోయి ఆ జేబురుమాలంతా తడిసిపోయింది సుబ్బారావు ఆ ముసలాయనకు సర్ది చెబుతూ ఉంటే ఆయన కోపం తారాపథానికి వెళ్ళింది. "అంత సినిమాపిచ్చుంటే ఒకటికి యాభైసార్లు చూడొచ్చుగా ఇలా బస్సెక్కి మా ప్రాణం తీసేకంటే" అన్నాడు తొక్కిన వేలు చూసుకుంటూ.

"ఎవ్వరండీ ఈ మరచెంబు తెచ్చితెచ్చి ఎక్కడా చోటు లేనట్టు నా సీట్లోపెట్టారు. ఇప్పుడు నా సీటంతా తడిసిపోయింది. అయినా ఈ విలేజి ఫూల్స్ యింట్లోంచి బయటకొస్తే చాలు. ఈ నీళ్ళ చెంబుల్తో తయారౌతారు— అదేదో సహారా ఎడారిలో ప్రయాణం చేస్తున్నట్లు"

రాజేశ్వరికి పిచ్చెంత కోపం వచ్చింది. ఆ వేలునలిగిన ముసలాడి మీద. ఈదసీ, తడుపుకున్న తోటి ప్రయాణికుడిమీదా. ఏదో జవాబు చెప్దామనుకునేసరికి బస్సు కదలడంతో ఆ ప్రయత్నం మానుకుంది. సుబ్బారావు రాజేశ్వరి తమ సీట్లో కూర్చున్నారు 'బాలూ'ని సుబ్బారావు వొళ్ళో కూర్చోపెట్టింది రాజేశ్వరి అలా అయితేనే తనకి సినిమా బాగా కనపడుతుందని. బాలూకి యింకో టిక్కట్టు తీసుకనివాడిని కూడా ఒక సీట్లో కూర్చోపెట్టొచ్చు కానీ ఎందుకు అర్ధటిక్కట్టు వృధాయని. బాలూకి ఏడేళ్ళువున్నా, నాలుగేళ్ళ పది

నెల మాత్రమే అని అబద్ధమాడదలచుకుని వాడికి టిక్కెట్టు తీసుకోలేదు సుబ్బారావు

ఆడగోనండి. నారాయణరావొచ్చాడు. అంటూ అరిచింది పెద్దగా రాజేశ్వరి. ఒక్కసారి బస్సులో వున్నవారంతా రాజేశ్వరికేసి చూశారు. రాజేశ్వరి గతుక్కుమంది.

"ఏమిటోనమ్మా - ఈకాలం ఆడపిల్లలకి ఈ సినిమాలపిచ్చి. మారోజుల్లో మేము మొగుడి ముఖం కూడా సరిగ్గా చూడ్డానికి భయపడేవాళ్ళం. సినిమాలమాట దేవుడెరుగు" అంది వీడియోలో సినిమా తీక్షణంగా చూస్తూ ఒక ముసలామె.

కండక్టరొచ్చాడు.

టిక్కెట్లు అన్నీ చెక్ చేస్తున్నాడు. రాజేశ్వరి టిక్కెట్టు, సుబ్బారావు టిక్కెట్టు చెక్ చేసి బాలూ టిక్కెట్టేదని అడిగాడు. "వాడికి టిక్కెట్టేంటండీ? వాడికి పట్టుమని ఐదేళ్ళన్నా లేవు" అంది రాజేశ్వరి

"ఏంటమ్మా నువ్వు మాట్లాడేది? వాడినే కనక రోడ్డు పై వొదిలేస్తే ఒక రిక్షా పట్టుక తొక్కేస్తాడు" అన్నాడు కండక్టరు వెటకారంగా.

కండక్టర్ మాటలకి దంపతులిద్దరికీ వచ్చేంత కోపం వచ్చింది కాని నిజానికి బాలూని చూడగానే కొట్టొచ్చినట్లు వయసు కన్పిస్తుంది కానీ కండక్టరితో ఏదో వాదిద్దామనుకుంటున్న సుబ్బారావుని చేత్తో వారించి రాజేశ్వరి ఒక చిన్న గమ్మత్తు చేసింది. చటుక్కున మెరుపులా ఒక ఆలోచన రాజేశ్వరి బుర్రలో మెదిలింది.

"ఎవరండీ కండక్టర్ గారూ! ఈ సినిమాలో వున్న కండక్టరు కూడా అచ్చు మీలాగే వుంటాడండీ కొంపదీసి మీరే కాదుకదా? అదేనండీ గజువాక బస్సులో జయప్రదతో మాట్లాడతాడు చూడండి ఆ కండక్టర్" అంది కండక్టర్ మొహంలోకి చూస్తూ.

అంతే మన కండక్టర్ మహాశయుడు ఐసైపోయాడు.

"నిజమేనండీ మీరన్నది చిన్నప్పట్నుంచీ మా స్నేహితులంతా "నువ్వు హీరోవవుతావోయ్ సినిమాల్లో చాన్సొస్తే" అంటూండేవారు" అన్నాడు తన [illegible] మొహాన్ని పాత మురికిజేబురుమాలుతో తుడుచుకుంటూ

ఇదే అదనుచూసుకుని సుబ్బారావండను

## బాకీ



"ఆ వచ్చే సుబ్బారావుకి నేనో పాతిక బాకీవున్నాను నేనటురానుగాని నువ్వెళ్ళు" అంటూ పోబోయాడు పార్వతీశం.

"వాడు ఇటెందుకువస్తాడు? నాకు వంద బాకీ వున్నాడు భయపడకు" చెప్పాడు చిదానందం.

—బి. వేణు (అనంతపూర్)

న్నాడు "యిప్పటికైనా మించిపోయిందేమీ లేదండీ యిప్పుడు ట్రైచేయండి ఆఫ్టరాల్ రజనీకాంత్ మొన్న మొన్నటివరకూ మీలాగా బస్ కండక్టరే కదండీ" అన్నాడు ఆపిడత మొహం కండక్టర్‌తో.

"థాంక్స్ ఫర్ యువర్ ఎంకరేజ్‌మెంట్ సర్" అంటూ కండక్టర్ ముందుకి జరిగాడు, బాలూని ముద్దుపెట్టుకుంటూ.

సుబ్బారావూ, రాజేశ్వరీ నవ్వుకున్నారు లోలోన

పాట మొదలైంది నారాయణరావుది. "తాళికట్టు శుభవేళ, మెడలో బంగారుమాల"

రాజేశ్వరి ఒక్కసారి సంతోషంతో చప్పట్లుకొడ్తూ, తనూ పాడుకుంది. తన్మయత్వంతో కొంచెం పెద్దగానే పాటపాడడం మొదలెట్టింది రాజేశ్వరికి తనకు తాను ఒక మంచి గాయనినన్న దురభిప్రాయం ఒకటుండ

పక్కసీట్లో వున్న ముసలాయన అప్పుడప్పుడే వేలునొప్పి బాధని మరచిపోయి, సినిమా చూడ్డంలో నిమగ్నమయ్యేడు. అతనికి వీడియోలో పాటకన్నా రాజేశ్వరి గొంతే పెద్దగా వినబడుతోంది ముసలాయనకి యమ చికాకేస్తోంది

"ఏమమ్మా! నీకే పాడాలని అంత వుబలాటంగా వుంటే, ఈ సినిమా అయిపోగానే ఈ బస్సుని ఏచెట్టుక్రిందో పది నిమిషాలాపుతా, నువ్వు తనివితీరా ఒక కచేరీ ఇద్దువుగాని. అంతేగాని సినిమా జరుగుతూంటే మా ప్రాణం తియ్యకు, నీకు పుణ్యం వుంటుంది" అన్నాడు మరోసారి త్రొక్కిన వేలుచూసుకుంటూ.

రాజేశ్వరికి పట్టరానంతకోపం వచ్చింది. సీట్లోంచి తారాజువ్వలా లేచి ది ముసలాడి పనిపట్టిద్దామని

ఇంతలో బస్ సడన్ బ్రేక్ వెయ్యడంతో నిలబడివున్న రాజేశ్వరి ఒక్కవూపు ప్రక్కకి జరిగి, సరిగ్గా ఆ ముసలాయన ఒళ్లో పడింది.

ముసలాయనకు తారెత్తింది.

సుబ్బారావుకి కోపం వచ్చింది.

బాలూకి మాత్రం విపరీతంగా నవ్వొచ్చింది ఆ ముసలాయన వళ్ళో మాత్రం ఏతేలో, జెర్రో పాకినట్టు ఒక్కసారి లేవబోయాడు.

రాజేశ్వరి తమాయించుకుని లేచి నిలబడింది. ముసలాయన మొహంలోకి చూసింది. ఆ ముసలాడు ముసిముసి నవ్వులు నవ్వుతున్నాడు

సుబ్బారావు నిర్ఘాంతపోయాడు.

అక్కడ సినిమాలో జయప్రద కంట్లోంచి నీళ్లు బొటబొటా రాల్తున్నాయి. నారాయణరావు పాట అయిపోవచ్చింది. రాజేశ్వరికూడా కళ్ళలో నీళ్ళుతిరిగాయి. ఒక్కసారి గట్టిగా ముక్కు చీదుకుని చెయ్యిని సుబ్బారావు భుజాలకేసి రాసింది బాధతో

సుబ్బారావుకి ఒళ్ళుమండింది.

"ఏమిటే నీధీమా? ముక్కుచీది నా భుజానికి రాస్తావా:" అన్నాడు కోపంగా.

"ఏటండీ ఈమాత్రందానికే. మొగుడూ పెళ్ళాం అన్నంతమాత్రాన ఆ మాత్రం చనువుండఖ్ఖర్లేదుటండీ" అంది రాజేశ్వరి మళ్ళీ ముక్కుచీదే ప్రయత్నంచేస్తూ

చటుక్కున సుబ్బారావు బాలూని తనకీ రాజేశ్వరికీ మధ్యలో కూర్చోబెట్టాడు. తన

భుజాలు తడుముకుంటూ.

రాజేశ్వరిది అసలే కొంచెం పెద్దశరీరం. బాలూని మధ్యలో కూర్చోబెట్టేసరికి, ఒళ్ళు మండి వాణ్ణొకసారి పైకెత్తి సుబ్బారావు ఒళ్ళోపడేసింది. సుబ్బారావు చేసేదేంలేక, నోరుమూసుకున్నాడు.

మళ్ళీ రాజేశ్వరీ అండ్ కంపెనీ సినిమా చూడ్డంలో నిమగ్నులయ్యారు.

సుబ్బారావు మనసు కొంచెం కుదుటపడింది. తన వాళ్ళో బాలు దాదాపు గంటసేపట్నించి కూర్చుండటంమూలాన సుబ్బారావు కాళ్ళు తిమ్మిరెక్కినట్టయ్యాయి. బాలూని ఒళ్ళోంచి తీసి రాజేశ్వరికిద్దామని సీట్లో కొంచెం లేచాడు

అంతే వెనక సీట్లో కూర్చున్న యింకో ఆసామి సుబ్బారావు నెత్తినఒక్క మొట్టిమొట్టాడు

"ఇందాకట్నించీ చూస్తున్నాను మీ మొగుడూ పెళ్ళాలవరస ఇహ మమ్మల్ని సినిమా చూడనిచ్చేట్టులేరు. ఏంటయ్యా నీ అర్జంటు అక్కడ సినిమా మంచిరంజులో వుంటే నీ తల అడ్డంపెట్టావు పానకంలో పుడకలా" అన్నాడు.

"సారీసర్" అంటూ సీట్లో కూర్చున్నాడు సుబ్బారావు విధిలేక తల గోక్కుంటూ.

వున్నట్లుండి హఠాత్తుగా సినిమా ఆగిపోయింది


ప్రయాణీకులంతా ఒక్కసారి అరవటం మొదలెట్టారు.

ముందుసీట్లో కూర్చున్న ఓ కుర్రాడు విజిలెయ్యడం మొదలెట్టాడు అలవాటు ప్రకారం.

"ఏంటయ్యా కండక్టరూ! ఈ డొక్కు బస్సు సినిమా మధ్యలో ఆగిపోయింది- యిప్పుడేం చేద్దాం" అన్నాడొక ప్రయాణి

---

## జీతాల కథ




ప్రభుత్వం నుండి అతి తక్కువ జీతం తీసికుంటున్న ఓ వ్యక్తిపేరు మహేంద్రపాల్ అతడు ఉత్తర ప్రదేశ్‌లోని బులాన్‌దేషార్‌కు చెందిన ఒక గవర్నమెంటు జూనియర్ హైస్కూల్‌లో స్వీపర్‌గా పని చేస్తూ ప్రభుత్వం నుండి నెలకు పద్దెనిమిది రూపాయల వేతనాన్ని పొందుతున్నాడట ! ఈ సంగతలా ఉంచితే.. నెలకు అయిదు లక్షల ముప్పైమూడు వేల రూపాయల జీతాన్ని పొందుతున్న సి.సి గార్విన్ అనే వ్యక్తి. ప్రపంచంలోని అతిపెద్ద ఆయిల్ కంపెనీ అయిన 'ఎక్సాన్'లో జూనియర్ చైర్మన్‌గా పనిచేస్తున్నాడు వీరిద్దరూమనుషులే అయినా అదృష్టాలు మాత్రం ఎంత వ్యతిరేకంగాఉన్నాయో చూశారా ?

—జూ పిటర్

---

కుసు

"ఇంకా దాదాపు ముప్పావుగంట సినిమా వుందే. మరిప్పుడెలా" అంటూ వాపోయింది ఓ ఆడంగి

"రిపేరేద్దైనా విఠలైతుందేమో చూడవయ్యా కండక్టరూ" అంటూ అరుస్తున్నాడు ఇంకో మహానుభావుడు

"ఛీ! ఛీ! ఈ బస్ వాళ్ళంతేనండీ మన దగ్గర పూర్తి డబ్బులు దొబ్బి సగం సినిమా చూపిస్తారు వీళ్ళనేమంటే ఏం లాభం—" అంటూ వాపోయాడు.

"చూడండీ - నేను బస్ కండక్టర్ని కాని సినిమా మెకానిక్‌ని కాను" అన్నాడు కండక్టర్ పౌరుషంగా

"ఇప్పుడింతకీ ఏమంటావ్ - సినిమా లేదంటావా" అన్నాడు ఇంకొకతను.

"నేనేం చెయ్యాలండీ? కావాలంటే ఇక పైనేమౌతుందో నేనే మీకు టూకీగా చెప్పేస్తాను పాటలొదిలేసి" అన్నాడు కండక్టర్.

"ఏడిసినట్టుంది ఇదేమైనా హరికథా. అంతులేని కథయ్యా బాబూ" అన్నాడు యింకో ప్యాసింజరు

బాలూకి యివేవీ అర్థం కావడంలేదు.

'నాన్నా! జయప్రద యింకరాదా'' అనడిగాడు సుబ్బారావుని వీడియో వంక చూస్తూ.

"ఇప్పుడే రాదమ్మా ఆవిడ మూడు రోజులు బయట వుంటుంది, అప్పుడప్పుడు మీ అమ్మ వున్నట్టు. అందుకని ఈ సినిమా యింతకీ..."

ఈ మాటలు వింటున్న రాజేశ్వరికి తిక్కకోపం వచ్చింది సుబ్బారావు పైన.

"చాల్లెండి మీ వెధవజోకులూ మీరూను. జోకులకైనా టైముా, వరసా, వాపీ- వుండఖర్లేదూ? మీకేమైనా..." ఇంకేదో రాజేశ్వరి అనబోయేలోగా "నాన్నా - ఈ మూడు రోజులు మరి జయప్రద ఈ బస్సులోనే వుంటుందా?" - అన్నాడు అమాయకంగా బాలు

"చాల్లేరా కుర్రవధవా! సి వెధవ డౌట్లూ నువ్వూను—'' అంటూ ఒక్కటంటించింది రాజేశ్వరి బాలూ వీపు మీద

అదేంటో బాలు ఫ్యాక్టరీలో కూత పెట్టినట్టే ఒక్కసారి లంకించుకున్నాడు. వాడిని సముదాయించేసరికి పది నిమిషాలు పట్టింది రాజేశ్వరికి. చివరికి ఒక పూర్తి బిస్కట్ ప్యాకెట్ లంచమిస్తే బాలూ రాగం మానేశాడు

డ్రైవర్ బస్సాపాడు.

కొంతమంది దిగారు 'పాస్' పోసుకుందామని.

మరికొందరు ఆ వీడియో చుట్టూ మూగారు. స్విచ్‌లన్ని అటూ ఇటూ త్రిప్పుతున్నారు

ఎంత ప్రయత్నం చేసినా ఆ వీడియో మాత్రం స్టార్ట్ కాలేదు. బస్సు కదిలింది. ఇంతలో ముందుసీట్లో కూర్చున్న ఒక యువకుడు పెద్దగా నవ్వాడు - బాలనాగమ్మ సినిమాలో యస్వీ రంగారావులాగా.

అందరూ ఆయన మొహంకేసి చూస్తున్నారు ఆశ్చర్యంగా.

చూడండి! ఒక్క నిమిషంలో వీడియో స్టార్ట్ చేస్తాను అంటూ ముందుకెళ్ళి ఏంటో చేశాడు అంతే! వీడియో మొదలైంది. అందరూ ఆనందంతో చప్పట్లు కొట్టారు.

"ఏమిటి సార్! మీరు వీడియో ఇంజనీరుగానా?'' అనడిగాడు ఇంకో కుర్రకుంక.

ఆ అబ్బాయి పెద్ద ఫోజుపెట్టి ఓ చిరు

నవ్వు విసిరాడు అందరి పైన

ఇంతకీ ఏమైందంటే, బస్సు కుదుపులో దాని స్విచ్ వదులుగా వుండటం మూలాన వూడిపోయింది. ఇందాక అందరూ అన్నీ చూశారు వీడియోలో ఆ ఒక్క స్విచ్ తప్ప

చివరికెలాగైతేనేం. సినిమా చివరి కొచ్చింది. సినిమాలో బస్ కండక్టర్ జయప్రదతో ఏదో మాట్లాడుతున్నాడు

కండక్టర్ ఆసక్తిగా ఆ సినిమా కండక్టర్‌నే చూస్తున్నాడు ఎందుకో హఠాత్తుగా అతని ముఖ కవళికలు మారడం మొదలైంది. ఆ కండక్టర్‌కీ తనకీ ఏమాత్రం పోలికలు ఏ కోశానా తనకి కనబడటం లేదనిపించగానే ఒక్కసారి రాజేశ్వరీ, సుబ్బారావు వంక చూశాడు-మన బస్ కండక్టర్ కోపంతో. సరిగ్గా అప్పుడే రాజేశ్వరి కూడా, అదే ఆలోచనలో వుండటం మూలాన అప్పుడే రాజేశ్వరి కూడా బస్ కండక్టర్‌కేసి చూడ్డం తటస్థిస్తుంది.

రాజేశ్వరికి ఒక్కసారి భయంవేసింది. కండక్టర్ పసికట్టాడేమోనని తన టెక్కు.

ఇంతలో బస్ హైదరాబాదు రానే వచ్చింది. డ్రైవర్ బస్‌లో లైట్లన్నీ వేశాడు.

హమ్మయ్యా అంటూ నిట్టూర్చారు కొందరు

ఛీ! ఛీ! ఈ వీడియో లేకపోతేనేం అది లేకుంటే హాయిగా నిద్రపోయే వాళ్ళం అనుకున్నారు కొంతమంది.

వేలు చితికిన ఆ ముసలాయన ఆ వేలి వంక చూస్తున్నాడు బాధగా.

దస్తీకడిసిన ఇంకో పెద్దమనిషి సీటు క్రింద పెట్టిన మరచెంబు కేసి చూస్తున్నాడు కసిగా.

సుబ్బారావు మాత్రం ఒక ఒట్టు పెట్టాకున్నాడు. ఇకముందు వచ్చినా వీడియో బస్సెక్కొద్దని, నెత్తిన మొట్టికాయనొకటి చూస్తూ.

రాజేశ్వరి మాత్రం తృప్తిగా కూర్చొనుంది. "అంతులేని కథ" తను తొమ్మిదో సారి చూసినందుకు.

బాలూకేమో యింకా వాళ్ళ నాన్నన్న మాటే గుర్తుకొస్తోంది. చుట్టూ దిక్కులు చూస్తున్నాడు జయప్రద ఎక్కడ కూర్చుందా అని

మన కాబోయే హీరో కండక్టర్ తన పెరిగిన జుట్టుని సీరియస్‌గా దువ్వేసుకుంటున్నాడు ఇప్పుడే ఏదో షూటింగ్‌కి పోవాలనుకున్నట్టు.

బూర్జాకేమండీ- ఎంచక్కా అతికినట్టు సరిపోతాను. ఏం. ఆఫీసులో టైపిస్టు వద్దంటుందనేగా మీ సందేహం?!!

